క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాధారాణి

యాచారం: లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని ఎంపీడీఓ రాధారాణి అన్నారు. మండల పరిధి చౌదర్‌పల్లి గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఉపాధి కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటే విధంగా ముందుగా గుంతలు తీయాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీలత, ఈజీఎస్ ఏపీఓ లింగయ్య ఉన్నారు.

ఆయిల్‌పాం సాగుకు ప్రభుత్వ రాయితీ



మొక్కలు నాటి, డ్రిప్ సౌకర్యాన్ని కల్పిస్తున్న రవినాథ్

యాచారం: ఆయిల్‌పాం సాగుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ అన్నారు. ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. శనివారం మండల పరిధి మల్కీజ్‌గూడ గ్రామంలో రైతు చెన్నమోని సత్యమ్మ వ్యవసాయ పొలంలో నాలుగున్నర ఎకరాల్లో ఆయిల్‌పాం మొక్కలను నాటించారు. డ్రిప్ పరికరాలను బిగించారు.

ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి



లైసెన్స్ అందజేస్తున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్: వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పలు దుకాణాలు, హోటళ్లను పరిశీలించారు. అనంతరం కొందరు దుకాణ దారులకు లైసెన్సలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మజ్లిస్ నాయకులు

పహాడీషరీఫ్: మజ్లిస్ పార్టీ కృషితో జల్‌పల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు హసన్ షా అన్నారు. ఎర్రకుంట 1వ వార్డులో కొనసాగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. గడిచిన ఐదేళ్లలో ఎర్రకుంటలో కోట్లాది రూపాయల వ్యయంతో డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరిగాయని తెలిపారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ చైర్మన్ అబ్దుల్లా సాదిలు ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో నిధులు తెచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు దయాని, హుస్సేన్ బా ఇస్మాయిల్, మహ్మద్ యాఫై, గఫార్, అల్ జాబ్రీ, నాసర్ జాబ్రీ, ముక్తార్, జావెద్, అబ్దుల్లా, హఫీజ్ పాల్గొన్నారు.

నూతన నియామకం

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధి అనాజ్‌పూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన గౌడ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో తాటిపల్లి రాములు గౌడ్ విజయం సాధించారు. 140 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోగా.. అందులో 96 ఓట్లు రాములుకు వచ్చాయి. దీంతో ఆయనను అధ్యక్షుడిగా కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. గీత కార్మికులు, కులస్థులకు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వారి ఐక్యత కోసం పాటుపడతానని పేర్కొన్నారు. అనంతరం సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం



డ్వాక్రా సంఘం మహిళలకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

మంచాల: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలం లింగంపల్లి, మంచాల, ఎల్లమ్మతండా, సత్తితండా, ఆంబోత్‌తండా, లోయపల్లి గ్రామాల్లో రూ.171.50 కోట్లతో సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ, అంగన్ వాడీ, డ్వాక్రా భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు తెచ్చి, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఆరోపిస్తూ.. ప్రజల కోసం పని చేస్తున్న పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం ఎల్లమ్మతండాలో డ్వాక్ర సంఘం మహిళలకు చెక్ అందజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, మంచాల పీఏసీఎస్ చైర్మన్ వెదెరె హన్మంత్‌రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, ఎంపీపీ మాజీ సభ్యురాలు జయమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు విష్ణు వర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, జంగయ్య, ఎద్మా నరేందర్‌రెడ్డి, జెనిగె వెంకటేశ్ యాదవ్, ఎంపీడీఓ బాల శంకర్, తహసీల్దార్ ఎంపీ ప్రసాద్, ఏపీఎం శోభ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇవ్వాలి

మంచాల మండలం లింగంపల్లి గేట్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య డిమాండ్ చేశారు. శనివారం లింగంపల్లి గేట్ వద్ద లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిశారు. రెండు పడక గదుల నిర్మాణం చేసి సంవత్సరాలు గడుస్తున్నాయని, లబ్ధిదారులకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. గుర్తించిన లబ్ధిదారులకు తక్షణమే ఆ ఇళ్లు కేటాయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేసిన అనంతరం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్, జంగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాంతో ఆదాయం

- 5వేల ఎకరాల్లో సాగే లక్ష్యం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



చీపునుంతలలో ఆయిల్‌పాం మొక్క నాటుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు: సంప్రదాయ పంటల స్థానంలో వాణిజ్య పంటలు సాగు చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయిల్‌పాం సాగుతో రైతులు మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. తలకొండపల్లి మండలం చీపునుంతలలోని నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పది ఎకరాల్లో చేపట్టిన ఆయిల్‌పాం ప్లాంటేషన్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించడానికి ఆయిల్‌పామ్ సాగుకు ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ఈఏడాది జిల్లావ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో ఆయిల్‌పాం వేయడమే లక్ష్యమన్నారు. అధిక ఆదాయం కోసం వాణిజ్య పంటల వైపు దృష్టిసారించాలని రైతులకు సూచించారు. గతంలో ఆయిల్‌పాం ధర టన్నుకు రూ.12 వేలు ఉండగా ప్రస్తుతం రూ.18 వేలు పలుకుతోందని తెలిపారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

తలకొండపల్లి మండలం ఖానాపూర్, గౌరిపల్లిలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకురు ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగరత్నం, ఎంపీడీఓ శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున, జిల్లా ఉద్యాన శాఖ అధికారి హిమబిందు, వ్యవసాయాధికారి రేణుకా చక్రవర్తిని, వ్యాల్యు ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏరియా మేనేజర్ ప్రమోద్, కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్‌రెడ్డి, రఘురాములు, గుజ్జల మహేశ్, శ్రీశైలం, నర్సింహ, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాత్రి 9 దాటితే హాస్టళ్ల గేట్లు బంద్

- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- విద్యార్థులను రోడ్లపై తిరగనియవద్దు
- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు



ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఏసీపీ కేపీవీ రాజు

ఇబ్రహీంపట్నం: ప్రైవేట్ వసతి గృహాల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, బేఖాతరు చేస్తే చర్యలు తప్పవని ఏసీపీ కేపీవీ రాజు హెచ్చరించారు. రాత్రి 9 గంటలు దాటితే హాస్టళ్ల గేట్లు మూసివేయాలని, విద్యార్థిని, విద్యార్థులను రోడ్లపై తిరగనీయవద్దని ఆదేశించారు. ప్రైవేట్ హాస్టల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నిబంధనల ఫ్లెక్సీలను శనివారం ఏసీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టళ్లలో అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా, నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారు ఎంతటి వారైనా సహించేదిలేదని స్పష్టంచేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి సరైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు.. ప్రభుత్వ సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. అనంతరం హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మడుపు వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ.. పోలీసు, మున్సిపాలిటీ, ఫుడ్ సేఫ్టీ అధికారుల సూచనలను పాటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీని సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు దేవేందర్, బాల్‌రాజు, ధనరాజ్, జగన్, మోహన్‌రెడ్డి, భోజిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీధర్, రవీందర్, రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్, ధనంజయ, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర, శ్రీనివాస్, వెంకట శ్రీనివాస, వెంకటేశ్వరరావు, విజయ్, అనిల్‌కుమార్, రామకృష్ణలు పాల్గొన్నారు.

లైబ్రరీ నిర్మాణ పనుల పరిశీలన

ఇబ్రహీంపట్నం రూరల్: గ్రంథాలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్ అన్నారు. మండలంలోని తులేకలాన్ గ్రామంలో నిర్మిస్తున్న లైబ్రరీ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ.కోటితో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు, అంగన్‌వాడీ, స్కూల్‌లో టాయిలెట్స్ నిర్మాణ పనులు మొదలు పెట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తిరుమల్‌రెడ్డి, శివ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



పార్టీలో చేరిన వారితో నాయకులు

మహేశ్వరం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి చిన్నతూప్ర, కల్వకోల్ గ్రామాల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించి, పార్టీని బూత్, గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంతకు ముందు పలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అఫ్జల్‌బేగ్, గొల్లూరు రాజు, ఎండీ.ఆదిల్, జంగయ్య, రామిరెడ్డి, ఖాజామొయినుద్దీన్, కృష్ణారెడ్డి, అనిల్, మహ్మద్ గయాస్, మహ్మద్ ఇలియాజ్, అశోక్, రమేష్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



మధ్యాహ్న భోజన నిర్వహణకు నగదు అందజేస్తున్న దాత

ఆమనగల్లు: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నామని ఎంఈఓ పాండు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని కోరారు. శనివారం ఆమనగల్లు మండలం మాలెపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాలల నిర్వహణకు గ్రామస్తుల తోడ్పాటు అవసరమన్నారు. ఇదిలా ఉండగా.. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు చంద్రకళకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది పడుతోంది. పథకం నిర్వహణ కోసం నెలకు రూ.వెయ్యి చొప్పున అందించడానికి గ్రామానికి చెందిన రవికుమార్ అంగీకరించారు. వెంటనే నగదు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ కిషన్, ప్రధానోపాధ్యాయుడు రామచందర్, ఉపాధ్యాయురాలు విజయ, నాయకులు మల్లేశ్, రాములు, వెంకటేశ్, శ్రీశైలం, శివ, మహేశ్, పరమేశ్, చెన్నకేశవ్, గోపాల్, కృష్ణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ల కబ్జాకు రియల్టర్ల యత్నం

కంచెను తొలగించిన యజమానులు



కంచెను తొలగిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఇబ్రహీంపట్నం రూరల్: కష్టపడి కొనుగోలు చేసిన తమ ప్లాట్లను గుర్తు తెలియని రియల్టర్లు కబ్జా చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ అంజలి టౌన్‌షిప్ వెల్ఫేర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి ఎంపీపటేల్‌గూడ టౌన్‌షిప్‌లో 2002 సంవత్సరంలో 272 మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తెచ్చిన ధరణి పోర్టల్ వలన డీటీసీపీ లేఅవుట్‌లో మళ్లీ పట్టాదారు పాసు బుక్కులు వచ్చాయి. దీనిని ఆసరాగ చేసుకున్న కొందరు.. సర్వే నంబరు 530 నుంచి 556, 577లో 9 ప్లాట్లు కబ్జా చేయడంతో పాటు, చుట్టూ పెన్సింగ్ వేశారు. విషయం తెలుసుకున్న సభ్యులు శనివారం కంచెను తొలగించారు. డీటీసీపీ లేఅవుట్ అని తెలిసి కూడా ఇలా వ్యవహరించడం తగదన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ సీతరామారావు, ఉపాధ్యక్షుడు డీఎస్ శైలేష్, సభ్యులు సుధాకర్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడికి స్వచ్ఛంద సంస్థ ఊతం



బెంచీలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

65 బెంచీలు అందజేసిన ట్రస్ట్

అబ్దుల్లాపూర్‌మెట్: విద్యార్థుల సౌకర్యార్థం ఓ ట్రస్ట్ రూ.3 లక్షల విలువల గల బెంచీలను ఉచితంగా అందజేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మజీద్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.విజయ్ భాస్కర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్ చారిటబుల్ ట్రస్ట్.. 65 డ్యూయల్ డెస్క్ బెంచీలను శనివారం పాఠశాలకు అందజేసింది. నీటి సౌకర్యార్థం బోర్ వేయిస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ స్పాన్సర్ జేసీ కార్తీక్ గుమ్మిడెల్లి, నాగ శ్రీధర్, సీపీ విక్రమ్, మహేశ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు నాగమణి, జిలానీ పాల్గొన్నారు.

ప్రొటోకాల్ విస్మరించిన కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్: అధికార పార్టీ నాయకులు ప్రధాన ప్రతిపక్ష పార్టీపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దిగారి సురేశ్, కంబాలపల్లి శ్రీకాంత్ హితవు పలికారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలోని దుకాణ సముదాయం ప్రారంభం నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డితో పాటు మార్కెట్ చైర్‌పర్సన్, మార్కెట్ కార్యదర్శిలు ప్రొటోకాల్‌ను విస్మరించి, ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపించారు. ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తాను ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంతో పాటు, శిలాఫలకంపై ఆయన పేరు కూడా వేయకుండా అవమానించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కుట్రగానే భావించాల్సి వస్తోందని, ఇలాంటివి పునరావృతమైతే సహించేది లేదని పేర్కొన్నారు. ఇదే విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. సమావేశంలో మహేశ్, ఒగ్గు మహేశ్, కిషన్ తదితరులు ఉన్నారు.

35 గ్రామాలు.. 1,711 అర్జీలు

- రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన
- వేగవంతమైన పరిశీలన



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి (ఫైల్)

అబ్దుల్లాపూర్‌మెట్: రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టం తెచ్చింది. అందులో భాగంగా ఈ నెల 2వ తేదీ నుంచి 23 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. సమస్యలు పరిష్కరించాలంటూ అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధి 35 రెవెన్యూ గ్రామాల నుంచి 1,711 మంది భూ బాధితులు దరఖాస్తు చేసుకున్నారు.

గ్రామాల వారీగా దరఖాస్తులు

అబ్దుల్లాపూర్‌మెట్- 07, బండరావిరాల- 19, చిన్నరావిరాల- 10, తట్టిఅన్నారం (తట్టిఖానా)- 05, మర్రిపల్లి- 06, కుంట్లూర్- 15, హత్తిగూడ- 0, పసుమాముల- 87, తారామతిపేట- 51, బాటారం- 57, దాయరా- 15, గౌరెల్లి- 62, బలిజగూడ- 22, కవాడిపల్లి- 80, కుత్బుల్లాపూర్- 18, తిమ్మాయిగూడ- 01, మన్నెగూడ- 09, తుర్కయంజాల్- 172, అనాజ్‌పూర్- 222, ఉమర్‌ఖాన్‌దాయర- 0, పెద్దఅంబర్‌పేట- 77, ఇంజాపూర్- 30, తొర్రూర్- 62, మునగనూరు- 12, సుర్మాయిగూడ- 49, లష్కర్‌గూడ- 42, సాగర్‌పంపు- 0, ఇనాంగూడ- 30, గుంతపల్లి- 26,మజీద్‌పూర్- 214, కొహెడ- 153, గండిచెరువు- 27, బాటసింగారం- 78, పిగ్లీపూర్- 53 చొప్పున అర్జీలు అందాయని తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ప్రారంభించామని చెప్పారు. తమ పరిధిలో ఉండే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, మిగిలిన వాటిని ఉన్నతాధికారుల పరిశీలనకు పంపిస్తామని పేర్కొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మించాలని వినతి

కొత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ జాతీయ రహదారి చేగూరు కూడలిలో ఫ్లైఓవర్ నిర్మించాలని కోరుతూ శనివారం బీజేపీ స్థానిక నేతలు ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేగూరు కూడలిలో ఫ్లైఓవర్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనికి స్పందించిన ఎంపీ.. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ కో-కన్వీనర్ నర్సింహగౌడ్, నాయకులు రణధీర్‌గౌడ్, మల్లేశ్, విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పీవీ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ నాయకులు
- ఘనంగా మాజీ ప్రధాని జయంతి



ఆమనగల్లు: తలకొండపల్లి వెల్జాలలో పీవీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: మాజీ ప్రధాని పీవీ నర్సింహరావ్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పీవీ జయంతి సందర్భంగా శనివారం తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆర్థిక సంస్కరణల పితామహుడు, బహుభాషా కోవిదుడు పీవీ అని కొనియాడారు. పీవీ సారథ్యంలో దేశం ఎంతో పురోగతి సాధించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, నాయకులు ఆరీఫ్, కృష్ణయ్యగౌడ్, లింగంయాదవ్, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: ప్రధానిగా పీవీ నరసింహరావు అనేక ఆర్థిక సంస్కరణలు తెచ్చి, దేశాన్ని ఆర్థికంగా పటిష్టం చేశారని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, ఎంపీటీసీల సంఘం జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పీవీ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు యాదగిరిరెడ్డి, సత్యం యాదవ్, బిక్కునాయక్, శంకర్ ఉన్నారు.



కడ్తాల్‌లో..

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కమ్మగూడ సాయి గణేశ్ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మోహన్ రావు, గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల రావు, ప్రధాన సలహాదారు సునీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్: బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో